ప్రజాశక్తి

శనివారం 3 ఫిబ్రవరి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఒపిఎస్‌పై పార్టీల వైఖరి వెల్లడించాలి

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు - కార్యాచరణ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై రాజకీయ పార్టీలు తమ వైఖరి వెల్లడించాలని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి, మార్చిలో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ ఓట్ ఫర్ ఓపిఎస్ పేరుతో పెద్ద ఎత్తున క్యాంపెయిన్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో క్యాంపెయిన్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్‌పై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. రాష్ట్రంలో 11 లక్షల మంది ఉద్యోగులుంటే వారిలో 3 లక్షల మందికే ఒపిఎస్ ఉందని, మరో 3 లక్షల మంది సిపిఎస్‌లో ఉన్నారని తెలిపారు. సిపిఎస్ ఉద్యోగుల్ని ఓపిఎస్‌లోకి తేవాలన్నారు. మిగిలిన 5 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పెన్షన్ పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఒపిఎస్ అమలు చేసే వారికే రానున్న ఎన్నికల్లో తమ ఓటు అని స్పష్టం చేశారు. సిపిఎస్ విధానంలో ఉద్యోగుల వేతనాల నుండి ప్రతి

▶ 2లో

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే బడ్జెట్

రైతు, కౌలురైతు సంఘాల ఆగ్రహం - మధ్యంతర బడ్జెట్ ప్రతులు దహనం చేసి నిరసన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బడ్జెట్‌కు నిరసనగా వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. తొలుత సంఘం కార్యాలయం వద్ద నుండి జాతీయ రహదారి వరకు ప్రదర్శన చేశారు. అనంతరం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటులో మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి, రైతులను మోసం చేశారని

▶ 2లో

శరవేగంగా కులగణన

- సామాజిక తరగతితోపాటు ఆదాయ, ఆర్థిక స్థితిగతుల నమోదు
- సమాచార రక్షణపై అనుమానాలు

ప్రజాశక్తి-తెనాలి

సుదీర్ఘంగా ఎదురుచూసిన కులగణన ఎట్టకేలకు ప్రారంభమైంది. గతనెల 19 నుంచి ప్రారంభమైన కులగణన 28కి ముగించాల్సి ఉంది. అయితే ఈ గడువును ఈనెల 4 వరకూ పెంచారు. జరిగే కులగణనలో వార్డు, గ్రామ వాలంటీర్లతోపాటు సచివాలయ సిబ్బంది పూర్తి స్థాయిలో నిమగ్నమయ్యారు. సచివాలయంలో ఒక్క డిజిటల్ అసిస్టెంట్ మినహా అంతా ఇంటింటి సర్వేకు పరిమితమయ్యారు. కులంతో పాటు ఆదాయం, వృత్తి, కుటుంబ సభ్యుల వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేస్తున్నారు.

రాష్ట్రంలో కులగణన జరపాలని, కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించి, అన్ని రంగాల్లో కులాల వారీగా జనాభా దామాషా ప్రకారం ప్రాధాన్యం కల్పించాలనే డిమాండ్ రాజకీయ పార్టీలు, కులసంఘాల నుంచి ఎప్పటి నుంచో వినిపిస్తుంది. ఎట్టకేలకు కులగణకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం గతనెల 19 నుంచి సర్వే ప్రారంభించాలని ఆదేశించింది.

▶ 2లో

గుంటూరు ఎంపీ అభ్యర్థిగా ఉమ్మారెడ్డి వెంకటరమణ

ఆరో జాబితాలో ఖరారు చేసిన వైసిపి అధిష్టానం

ప్రజాశక్తి - గుంటూరు

రాష్ట్ర వ్యాప్తంగా పలు లోక్ సభ స్థానాలకు అధికార వైసిపి తన అభ్యర్థులను ప్రకటించింది. తాజాగా ప్రకటించింది ఆరో జాబితా కాగా ఇందులో గుంటూరు ఎంపీ స్థానమూ ఉంది. ఈ స్థానానికి ఇప్పటికే ప్రచారంలో ఉన్న ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కుమారుడు వెంకట రమణ పేరును ఖరారు చేశారు. తొలుత ఈ స్థానం నుండి క్రికెటర్ అంబటి రాయుడు పోటీ చేయాలని భావించిన అనేక పరిణామాలతో ఆయన వైసిపిని స్వల్పకాలంలోనే వీడారు. అనంతరం నరసరావుపేట ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలను ఈసారి గుంటూరు నుండి పోటీకి పెట్టాలని అధిష్టానం భావించగా అందుకు ఆయన తిరస్కరించారు. దీంతోపాటు ఆ పార్టీతోపాటు తన పదవికీ రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో పలు తర్జనభర్జనల అనంతరం వెంకటరమణను ఖరారు చేశారు.

నిర్లక్ష్యంగా ఉండే బిఎల్‌ఓలపై చర్యలు తప్పవు

మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

ఓటర్ల డ్రాఫ్ట్‌రోల్ అనంతరం చేపట్టిన ఓటర్ల వెరిఫికేషన్, జాబితా రూపకల్పనలో నిర్లక్ష్యంగా ఉన్న బూత్‌లెవల్ అధికారులు (బిఎల్‌ఒ), ఎన్నికల సూపర్వైజరీ అధికారులపై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఇఆర్‌ఒ కీర్తి చేకూరి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో పశ్చిమ నియోజకవర్గ బిఎల్‌ఓలు, సూపర్వైజరీ అధికారులతో ఓటర్ల తుది జాబితాపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో నిర్లిప్తత, నిర్లక్ష్యం సహించబోమన్నారు. ఓటర్ల డ్రాఫ్ట్ రోల్‌లో వచ్చిన తప్పులు తుది జాబితాలో కూడా వచ్చి ఉంటే సంబంధిత బిఎల్‌ఓలపై చర్యలు తీసుకోవాలని ఏఈఆర్‌ఓలను ఆదేశించారు. తుది జాబితాపై బిఎల్‌ఓల వారీగా సూపర్వైజరీ అధికారులు రెండ్రోజుల్లో నివేదిక ఇవ్వాలని, సూపర్వైజరీ అధికారుల పనిపై ఏఈఆర్‌ఓలు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. డూప్లికేట్, ఫొటోలు తప్పుగా ఉంటే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఒక్కో బిఎల్‌ఓకి షుమారు వెయ్యి ఓట్లు ఉండగా, డ్రాఫ్ట్ రోల్ వచ్చిన నాటి నుండి 6 నెలలు సమయం ఉన్నప్పటికీ తుది జాబితాలో తప్పులు వచ్చేలా నిర్లక్ష్యంగా వ్యవహరించటం అంటే వారిని ఉపేక్షించకూడదని అన్నారు. బిఎల్‌ఓలకు కేటాయించిన ఓటర్ల వివరాలు తుది జాబితాలో సక్రమంగా వచ్చే

▶ 2లో

వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని నష్టపరిచే బడ్జెట్ ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్యని మండిపడ్డారు. ఒకవైపున వ్యవసాయ రంగం దివాళా తీస్తుంటే, నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను దోచిపెడుతోందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని విస్మరించే నరేంద్ర మోడీ మోసకారి బడ్జెట్ను యావత్ రైతాంగం వ్యతిరేకిస్తుందని చెప్పారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కోతలు విధించడం సరైనది కాదన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, సీనియర్ నాయకులు వై.కేశవరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.శివశంకరరావు, ఏపీ కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూడి గోపాలరావు, నాయకులు డి.వెంకటరెడ్డి, పి.కృష్ణ పాల్గొన్నారు.

ఒపిఎస్పై పార్టీల వైఖరి వెల్లడించాలి

(మొదటి పేజీ తరువాయి)

నెలా మినహాయిస్తున్న కాంట్రిబ్యూషన్ ప్రభుత్వం దగ్గర ఉండట్లేదని, ఎన్ఎస్డిఎల్ ద్వారా షేర్ మార్కెట్లో పెడుతున్నారన్నారు. ఒపిఎస్ ద్వారా ప్రభుత్వం దగ్గరే పొదుపు ఉంటుందని, ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడుతుందని చెప్పారు. జయప్రకాష్ నారాయణ లాంటి కొందరు మేధావులు ఒపిఎస్ అమలు చేస్తే ప్రభుత్వాలపై ఆర్థిక భారం పడుతుందని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారన్నారు. ప్రతి ఏటా రూ.ఐదు లక్షల కోట్లు కార్పొరేట్లకు ఇస్తున్న రాయితీల వల్ల ప్రభుత్వంపై భారం పడదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా పునరాలోచించి ఉద్యోగుల్ని మోసం చేసే చర్యలు మానుకోవాలని, ఒపిఎస్ పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి, యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, నాయకులు సిహెచ్.ఆదినారాయణ, కె.కేథార్నాథ్, యం.కోటిరెడ్డి, కె.ప్రేమ్కుమార్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా ఉండే బిఎల్ఓలపై చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

వరకు తనదే బాధ్యతని, అనధికారికంగా సెలవులు తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సంబందిత బిఎల్ఓతో కలిసి సూపర్వైజరీ అధికారులు పరిశీలించి, వృద్ధులకు, వికలాంగులకు సౌకర్యం కోసం ర్యాంప్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులపై నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీశివజ్యోతి, ఏఆర్ఓ ఇందిరాదేవి, ఏఈఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

17 నుండి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

ప్రజాశక్తి-మంగళగిరి

పాత మంగళగిరి దాసాంజనేయ స్వామి వారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవము ఈ నెల 17వ తేదీ నుండి 19 తేదీ వరకు జరిగే కార్యక్రమాన్ని సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. దేవస్థానం సంబంధించిన విగ్రహాన్ని, దేవస్థానం పునర్నిర్మాణానికి మాజీ కౌన్సిలర్ పి.శివశంకరరావు సుమారు మూడు లక్షల రూపాయలు విరాళంతో నిర్మాణం చేశారు. శిల్పిగా ఉండి ఆయన విగ్రహాన్ని తయారు చేశారు.

కష్టపడితేనే ఉన్నత శిఖరాలకు

జాతీయ హాకీ క్రీడాకారిణి రజిని

ప్రజాశక్తి - వినుకొండ

కష్టపడి చదువుకొని ఇష్టంతో ఆటలాడితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని జాతీయ స్థాయి హాకీ క్రీడాకారిణి రజిని అన్నారు. బొల్లాపల్లి మండలం వెల్లటూరులో ఆమెకు శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ 17 ఏళ్ల కష్టపడినందువలన నేడు ఈ స్థాయికి ఎదిగానని, ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొన్నానని చెప్పారు. మారుమూల ప్రాంతంలోని చిన్న గ్రామంలో పుట్టి, ఒక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి 2008 నుండి కష్టపడుతూ ఉపాధ్యాయులు, కోచ్లు చెప్పినవి పాటించడం ద్వారా దేశ హాకీ టీమ్కు కెప్టెన్గా ఉంటూ దేశం తరఫున ఇతర దేశాలతో తలపడుతున్నానని చెప్పారు. ఎన్ని సన్మానాలు, సత్కారాలు అందుకున్న అవి సంతృప్తినివ్వలేదని, సొంతూరైన వెల్లటూరులో అది దక్కిందని అన్నారు. 33 ఏళ్ల వయసులో నా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసిన వెల్లటూరు జెడ్పీ ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులు, అప్పటి విద్యార్థులను ఎన్నటికీ మరువలేనని చెప్పారు. పాఠశాలలో పలువురు ప్రముఖులు ప్రసంగిస్తూ వెల్లటూరు గ్రామవాసిగా ఎల్లప్పుడూ తమ మనసులో నిలిచిపోతారని, చిన్నారుల్లో ఉత్తేజం వారి ఎదుగుదలకు బాటలేసేందుకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ముందుగా గ్రామంలో ర్యాలీ చేశారు.

ముమ్మరంగా పల్నాడు విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణ పనులు

దాతలు సహకరించాలి : ట్రస్ట్ చైర్మన్ గుంటూరు విజయ్ కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోటప్పకొండ రోడ్డులో నిర్మించ తలపెట్టి గత ఏడాది శంకుస్థాపన చేసిన పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ భవన నిర్మాణ పనులు ముమ్మ రంగా సాగుతున్నాయి. శుక్రవారం జరుగుతున్న పనులను ట్రస్ట్ చైర్మన్ గుంటూరు విజయ్ కుమార్, విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి మస్తాన్ వలి, కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి విరాళాలు ప్రక టించిన దాతలు ముందుకు ఆందజేయాలని అన్నారు. మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కామినేని రామారావు, డి.శివ కుమారి, హుస్సేన్, సిలార్ మసూద్ పాల్గొన్నారు.

సమస్యలపై ఆశా వర్కర్ల వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఎపి ఆశా వర్కర్స్ (సిఐటియు) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి అన్నారు. ఈ నెల 8న జరగనున్న 'చలో విజయవాడ' కార్యక్రమానికి పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఆశాలు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఆమె జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి ఆమె వివరించారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ గత పదిహేనేళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద గర్భిణులకు, బాలింతలకు, శిశువులకు, ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్ల ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఆయా ప్రాంతాల్లోని అధికారులకు అవసరమైన సమాచారమివ్వడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలందించడంలో ఆశా వర్కర్ల పాత్ర కీలకమన్నారు. ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అనేకమార్లు ప్రభుత్వానికి వినవించినా ప్రయోజనం లేకపోవడంతో 'చలో విజయవాడ'కు పిలుపు నిచ్చామన్నారు. కార్యక్రమంలో సుప్రజ, యామిని, రాజ్యలక్ష్మి, రమాదేవి, శ్రావణి, హేమలత పాల్గొన్నారు.

రూ.1.15 లక్షల గోవా మద్యం పట్టివేత

ప్రజాశక్తి - వినుకొండ : అక్రమ గోవా మద్యాన్ని సెబ్ అధికారులు ఛేదించి పట్టుకున్నారు. పల్నాడు జిల్లా సెబ్ సూపరిండెంట్ కాజా మొహిద్దిన్ తెలిపిన వివరాల మేరకు వినుకొండ మండలం చీకటిగలపాలెం గ్రామం వద్ద ప్రియాంక డాబా హోటల్లో వల్లెం శ్రీనివాసరావు అనే వ్యక్తి గోవా మద్యాన్ని అక్రమంగా దిగుమతి చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి గోవా అక్రమ మద్యాన్ని పటుకున్నారన్నారు. ఎస్సై నగేష్, కానిస్టేబుళ్లు రవి,రత్తయ్యలు గోవా అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచి పక్క సమాచారంతో శుక్రవారం హోటల్ పై దాడులు చేసి 15 కేసులు, అదనంగా 43 ఫుల్ బాటిల్స్ పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడు వల్లెం శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నామని, గోవా మద్యంతోపాటు మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు చెపాపరు. నిందితుడు శ్రీనివాసరావుని విచారించగా గోవాకు చెందిన నితిన్ బాలకృష్ణ నిక్ వాడే వద్దనుండి ఈ మద్యం కొనుగోలు చేసినట్లు చెప్పాడని, ఇద్దరిపై కేసు నమోదు చేసి వల్లెం శ్రీనివాసులు అరెస్ట్ చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం ధర రూ.1.15 లక్షలు ఉంటుందని తెలిపారు.

శరవేగంగా కులగణన

(మొదటి పేజీ తరువాయి)

కులగణనలో వార్డు/గ్రామ వాలంటీర్తో పాటు సచివాలయ సిబ్బందికి విధులు కేటాయించింది. ఈ నేపథ్యంలో వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బందిలో డిజిటల్ అసిస్టెంట్ మినహా మిగిలిన వారంతా సర్వేలకు అంకితమయ్యారు. ఇంటింటికి తిరగి లెక్కలు సేకరిస్తున్నారు. వాస్తవానికి జనవరి 28లోగా కులగణన పూర్తి చేయాలని తొలుత నిర్ధేశించినా, ఆ గడువును ఈనెల 4 వరకూ పెంచారు. గడువులోగా ఏవైనా కుటుంబాలు మిగిలిపోతే మరో వారం సచివాలయాల్లో నమోదుకు అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. సర్వేను ఈనెల 15కు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

ప్రధానంగా సేకరిస్తున్న వివరాలవే

వార్డు/గ్రామ వాలంటీర్తో పాటు సచివాలయ సిబ్బంది సమిష్టిగా వివరాలు సేకరించాల్సి ఉంది. ముందుగా వాలంటీర్ తన ఆధార్ నెంబర్తో కాకుండా సిఎఫ్ఎంఎస్ ఐడి ద్వారా కులగణనకు నిర్ధేశించిన యాప్లో ఎంటర్ కావాలి. అప్పుడు ఆ ప్రాంత వాలంటీర్ పేరుకూడా యాప్లో ప్రత్యక్షమౌతుంది. బయోమెట్రిక్, ఐరిష్, ఫేషియల్ ఈ మూడింటిలో ఏదో ఒక ప్రామాణికం ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయాలి. ముగింపులో వార్డు వాలంటర్తో పాటు, సచివాలయ సిబ్బంది ఇరువురూ ఈకేవైసి ద్వారా డేటాను ధ్రువీకరించాలి. కుటుంబ యజమాని, లేదా కుటుంబం మొత్తం చనిపోతే దానిని వాలంటీర్, సచివాలయ సిబ్బంది ఈకేవైసి ద్వారా ధృవీకరించాలి. ప్రాథమికంగా కుటుంబ యజమాని, కుటుంబ సభ్యులు, వారి కులం, చదువు, వృత్తి, ఆదాయం, ఇల్లు, పొలాలు, కార్లు, ద్విచక్రవాహనాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డులు, గ్యాస్ కనెక్షన్ వంటి వివరాలు సేకరిస్తున్నారు. ఈ సర్వేలో 8 సంవత్సరాల లోపు వయస్కులకు మినహాయింపు ఉంది. సర్వేలో కుటుంబ సభ్యులందరి ఈకేవైసి అనివార్యం. కుటుంబ యజమాని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ధిదారుగా ఉంటే వారి వివరాలు ఆటో మేటిక్గా సిస్టమ్లో ప్రత్యక్షమౌతున్నాయి. సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులు కాని వారి వివరాలు దాదాపుగా పూర్తిస్థాయిలో నమోదు చేయాల్సిన పరిస్థితి ఉంది. అయితే లబ్ధిదారులుగా ఉన్న వారి వివరాలు ముందుగానే సచివాయం, వార్డు వాలంటరీర్ల వద్ద నిక్షిప్తమైన నేపథ్యంలో వారి లెక్కలు సేకరించటం తేలికే. సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులు కాని వారి వివరాల సేకరణలో అన్ని వివరాలు ఎందుకన్న ప్రశ్నలు ఎదురౌతున్నట్లు కొందరు సిబ్బంది చెబుతున్నారు. కాస్తోకూస్తో విద్యావంతులుగా ఉన్నవారు ఈ సమాచారం ఎందుకని ప్రశ్నించే అవకాశం ఉంది. కాని నిరక్ష్యరాస్యులు ప్రశ్నించకపోగా వాలంటర్, సచివాలయ సిబ్బంది పొందుపరచిన వివరాలను బయోమెట్రిక్ ద్వారా ధ్రువీకరిస్తున్నారు. ఈ సర్వే ద్వారా కులగణన పేరిట అధికారులు పూర్తిస్థాయిలో సేకరిస్తున్న వివరాలను కులగణనకు మాత్రమే పరిమితం కాకుండా దీనిని 'క్యాస్ట్ కమ్ సోషియో ఎకనమిక్ సర్వే'గా కూడా భావించాల్సిన పరిస్థితి ఉంది.

దాదాపు 80 శాతం పూర్తి కావచ్చిన సర్వే

కులగణన ఇప్పటికే దాదాపు 80 శాతం పూర్తయినట్లు సర్వేలో నిమగ్నమైన సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. ఒక్కో సచివాలయం పరిధిలో 25 క్లస్టర్లు ఉన్నాయి. క్లస్టర్కు కనీసంగా 70 కుటుంబాలుంటాయి. ప్రతి క్లస్టర్లో రోజుకు కనీసం 10 నుంచి 15 కుటుంబాల వివరాలను సర్వే సిబ్బంది సేకరిస్తున్నారు. పట్టణంలో మొత్తం 47 సచివాలయాల పరిధిలో సర్వే 80 శాతం పూర్తయినట్లు తెలుస్తోంది.

వార్డు వాలంటీర్ వద్ద డేటా సురక్షితమేనా?

వార్డు/గ్రామ వాలంటీర్, సచివాలయ సిబ్బంది సమిష్టిగా చేస్తున్న కులగణనలో వాలంటీర్ పాత్ర కీలకంగా ఉంది. పైగా వాలంటీర్ తన ఆధార్తో కాకుండా సిఎఫ్ఎంఎస్ ఐడిద్వారా యాప్లో కుటుంబ వివరాలు నమోదు చేస్తున్నారు. సేకరించిన టేడా ఎప్పటికప్పుడు సేవ్ చేసే అవకాశం కూడా యాప్లో కల్పించారు. కులగణన పేరుతో కేవలం కులమే కాకుండా కుటుంబం యావత్తు సామాజిక, ఆర్థిక స్థితిగతులను కూడా సేకరిస్తున్నారు. ముఖ్యంగా ఒక కుటుంబం మొత్తానికి వారికి ఉన్న స్థిర, చరాస్తులు, వృత్తి, ఉద్యోగం, ఆదాయం వివరాలను కూడా తెలుసుకుంటున్నారు. ఇంత లోతుగా వివరాలు సేకరిస్తున్న క్రమంలో కులగణకు ఇన్ని వివరాలెందుకన్న ప్రశ్నలూ ఎదురౌతున్నాయి. పైగా ప్రైవేటు ఉద్యోగి, ఒక్క మాటలో చెప్పాలంటే ప్రభత్వానికి అనుకూలంగా వ్యవహరించే వాలంటీర్ ద్వారా సేకరిస్తున్న సమాచారానికి రక్షణ ఏమిటి, భవిష్యత్లో ఏవైనా సమస్యలు ఎదురౌతాయా? అనే ఆందోళన కూడా ప్రజల్లో లేకపోలేదు.

ద్విచక్రవాహనం నుండి జారిపడి మహిళ మృతి

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల మండలం చింతల తండాకు చెందిన మహిళ రమావత్ బుజ్జి బాయి (42) గురువారం రాత్రి ద్విచక్రవాహనం నుండి జారి పడి మృతి చెం దింది. బుజ్జిబాయి తన కుమారుడు ద్విచక్ర వాహనంపై తాళ్ళపల్లి వెళ్ళి, తిరిగి చింతలతండా వస్తుండగా పశువేముల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. వెనుక కూర్చున్న బుజ్జి బాయికి బిపి డౌన్ కావడంతో వాహనంపై నుండి జారి పడింది. క్షత గాత్రు రాలుని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రధమ చికిత్స అనం తరం, మెరుగైన వైద్యం కోస నర్సరావుపేట తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందినది.ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

పట్టుబడ్డ వ్యక్తి, స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో పోలీసు సిబ్బంది

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం స్వాధీనం

పోలీసుల అదుపులో ఒకరు

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని రేవేంద్రపాడులో అక్రమంగా మద్యం విక్ర యిస్తున్న ఒకరిని శుక్రవారం తెల్లవారుజామున దుగ్గిరాల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంచార్జ్ ఎస్ఐ, ట్రైనీ డిఎస్పి పి.గీత కుమారి తెలిపిన వివరాల ప్రకా రం మద్యం అక్రమంగా విక్ర యిస్తున్న కె.మణి కుమార్‌ను, 60 మద్యం సీసాలను, రూ.1600 నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తి గత ఏడాదిన్నర కాలంగా స్థానిక ఎస్ఎస్‌బార్ అండ్ రెసా ్టరెంట్‌లో పని చేస్తున్నాడన్నారు. ఉదయం 4.30 గంటల నుండి మద్యం విక్రయిస్తున్నయ అతను పోలీసులను చూసి పారి పోయేందుకు యత్నించగా తమ సిబ్బంది పట్టు కున్నట్లు చెప్పారు. 60 సీసాల్లో 8 సీసాలు ఒక్కొక్కటి రూ.200 చొప్పున అధిక ధరలకు అతను విక్రయించగా వచ్చిన నగదును కూడా స్వాధీనం చేసు కున్నారు. బార్ యజ మాని ఆదేశాలకు మేరకు అమ్ముతున్నట్లు పట్టు బడ్డ వ్యక్తి చెప్పాడన్నారు. రెస్టారెంట్ యజమాని వివరణ ఇస్తూ మద్యం అమ్ముతున్న వ్యక్తి కి తమకు ఎటువంటి సంబంధం లేదని, అతను ఎవరో తనకు తెలియదన్నారు. అవసరమైతే సిసి కెమెరాలను పరిశీలిస్తామని పోలీసులు చెప్పారు.

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రావిపాటివారి పాలెంలో సమాచారం మేరకు అక్రమంగా మద్యం బాటిళ్ళు అధిక రేట్లకి అమ్ముతున్న గింజు పల్లి అమ్మారావును ఆదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 6 బాటిళ్ళను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ప్రత్తిపాడు ఎస్ ఐ వి సోమేశ్వర రావు తెలిపారు.

రాడ్ బెండింగ్ కార్మికుడికి గాయాలు

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక చెన్నకేశవస్వామి దేవాలయం సమీపంలో ఇంటి నిర్మాణ పనిలో రాడ్ బెండింగ్ పనులు చేస్తున్న కార్మి కుడికి విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాల పాలయ్యాడు. శుక్రవారం రాడ్ బెండింగ్ పనికి వెళ్ళిన వేల్పుల చందు ని చేస్తున్న క్రమంలో ఇనుప చువ్వలు పక్కనే ఉన్న కరెంట్ తీ గలపై పడి జారిపడ్డాడు. విద్యుత్ షాక్ తగిలిన చందుకు తీవ్ర గాయాలయ్యాయి. చందుని సహచర కార్మికులు సమీ పంలోని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రథమ చికిత్స చేశారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నర్స రావుపేటకు తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపి నాయకుని మోటారు సైకిలు దహనం

ప్రజాశక్తి-మాచర్ల

మండల పరిధిలోని కొత్తపల్లిలో తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి మోటారు సైకిలును గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. కొత్తపల్లిలో గురువారం రాత్రి తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి సమయంలో టిడిపి నాయకుడు మాద రాంబాబుకు చెందిన ద్విచక్రవాహ నం ఇంటి ముందు పెట్టి ఉండగా, దానిని గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. టిడిపి, జనసేన సమావేశం విజయవంతం కావటం ఓర్వలేక ఇటువంటి పనికి మాలిన పనులకు వైసిపి నాయకులు పాల్పడు తున్నారని టిడిపి నాయకులు వీరాస్వామి ఆరోపించారు.

నోటీసు

IN THE COURT OF THE II ADDL. DIST. JUDGE :: GUNTUR
O.S. No. 35 / 2022

Between:
Kari Surya Naga Jyothi ...Plaintiff
And
Popuri Satya Narayana ....Defendant

To,
Popuri Satya Narayana, S/o. Subbaiah, R/o. Flat No.405, Satyanivas, 2/12 Brodipet, Guntur.

పైనెంబరు దావాలో ప్రతివాదికి సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు **ది.20-02-2024**న **ఉ॥గం॥10-30ని॥**లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది :20-02 -2024.

CHAVA NAGESWARA RAO
Advocate for Plaintiff, Guntur. Cell: 9849204522

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి
డాక్యుమెంట్ నెం. 82/2012

గుంటూరుజిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామం, డోర్ నెం. 1-445/3రు వాస్తవ్యులు లేటు ఈమని మధుమోహన్‌రెడ్డి గారి కుమార్తెయును, జొన్నల రఘునాధరెడ్డి గారి భార్యయును, ఈమని సాయి శిరీష, వయస్సు 22 సం॥లు వాయి ద్వారా సంజాయిషీ పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క క్లయింట్ ఈమని సాయిశిరీష ది. 27-01-2024వ తేదీన శనివారం ఉదయం 10 గం.ల సమయంలో ఉండవల్లి ఇంటి వద్ద నుండి బయలుదేరి, ఉండవల్లి జిరాక్స్ సెంటర్‌కు వెళుతు వుండగా మార్గమధ్యంలో నా క్లయింట్ యొక్క పొలము ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. సదరు డాక్యుమెంట్ నెం. 82/2012, ది. 13-1-2012న ఎస్ఆర్ఓ అమరావతి నందు రిజిష్టర్ కాబడినది. సదరు డాక్యుమెంట్ నా క్లయింట్ ఈమని సాయి శిరీష మైనర్‌గా వున్న సమయంలో గార్డియన్‌గా వారి తాత గారు అయిన ఈమని సాంబిరెడ్డి S/o మల్లారెడ్డి గారి వల్ల కొనుగోలు చేసిన ఆస్థి. సదరాస్థి గుంటూరుజిల్లా, అమరావతి రోడ్డు, పోస్టల్ కాలనీ, కాపురస్తులు యాదల బాలయ్యగారి భార్య తురకసౌరి అమలోద్భవి గారి వద్ద నుంచి కొనుగోలు వలన సంక్రమించినది. సదరు డాక్యుమెంట్ ది.27-01-2024న ఉండవల్లి గ్రామంలో పోయినది. సదరు డాక్యుమెంట్స్ కొరకు ఎంత వెదికినను దొరకలేదు.

షెడ్యూలు :గుంటూరు డి॥ నర్సరావుపేట రిడి॥ అమరావతి సబ్ డి॥ యిలాకా అమరావతి మండలం, వైకుంఠపురం గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన వైకుంఠపురం గ్రామం డి.నెం. 140/బిరు దాఖలా య. 0-22 1/2 సెంట్లు, డి.నెం. 141/ఏ రు య. 0-54 1/2 సెంట్లు, డి.నెం.135 రు య. 0-73 సెంట్లు, వెరశి ఏకఖండం య.1-50 సెంట్లు హద్దులు :-
తూర్పు : ఆలోకం శిల్ప వగైరాల భూమి హద్దు
దక్షిణం:దేవరకొండ యల్లమంద వగైరాల భూమి హద్దు
పడమర : ఆలోకం శిల్ప, భోగినేని సూర్యనారాయణ గార్ల భూమి హద్దు
ఉత్తరం : యీ రోజు నేను ఈమని రాజ్యలక్ష్మి గారికి అమ్మిన భూమి హద్దు.
యీ హద్దుల మధ్యగల య. 1-50 సెంట్లు మాత్రమే.

కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో 10 రోజులలో ఈ క్రింది అడ్రస్‌నకు తెలియపరచగలరు. అట్లు కాని పక్షంలో ఎవరైనా ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను చర్యలకు మీరే బాధ్యులు.

మంగళగిరి
తేది: 02-02-2024

బుల్లా చందు, బి.టెక్, బి.ఎల్.,
బుల్లా రమేష్‌బాబు, బి.ఎ., ఎల్ఎల్‌బి.,
అడ్వకేట్, నోటరీ
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,
డోర్ నెం. 5-517, రాజీవ్‌సెంటర్, మంగళగిరి.
గుంటూరుజిల్లా. సెల్ : 9394076578.

మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 11/2022

బిట్వీన్ :
1.శ్యామల విజయలక్ష్మి
2. సురె వీరభద్రారెడ్డి ...వాదులు
వర్సెస్
పుల్లపంతుల సోమేశ్వరరావు మరియు వగైరాలు .... ప్రతివాదులు

టు,
D1 : పుల్లపంతుల సోమేశ్వరరావు తండ్రి రామకృష్ణారావు, ఆర్/ఓ డోర్ నెం. 1-3-32, రైల్వేస్టేషన్ దగ్గర, సత్తెనపల్లి టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
D3 : పుల్లపంతుల వెంకట రమణమూర్తి తండ్రి : రామకృష్ణారావు, ఆర్/ఓ ప్లాట్ నెం.1-బి, డోర్ నెం. 5-72-57, రాగసుధా రెసిడెన్సీ, రెండవ లైను, పండరీపురం, గుంటూరు టౌన్ మరియు మండలం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పై నెంబరు గల దావాలో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 12-03-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీపై పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 12-03-2024

మారూరి లింగారెడ్డి,
వాది తరపు న్యాయవాది,
సత్తెనపల్లి.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.101/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.BONAM SRINIVASA RAO AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO:1. Mr.Bonam Srinivasa Rao, S/o.B.V.Ramaiah, R/o.D.No.17-217, Patimeeda, Chirala Road, Chilakaluripet.
OPPONENT NO.3: Mr. Dakkumadugula Balaiah, S/o. Venkaiah, W/As. Junior Asst., O/o. A.D. of Agriculture, Krosur Post & Mandal, Palnadu Dist. On Deputation A.D. of Agriculture, Vinukonda Post & Mandal, Palnadu Dist. R/o. D.No.11-13-37, Check post Bazar, ramireddypet, Narasarao pet, Palnadu Dist.
OPPONENT NO.4: MR.Parasa Govindu, S/o.P.Ganesh, R/o.D.No.25-23-181/2, Sarada Colony, Guntur.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1,3 and 4 of you and 2 others for recovery of Rs.2,29,298/- (Rupees TWO LAKHS TWENTY NINE THOUSAND TWO HUNDRED AND NINETY EIGHT ONLY) and the same is posted to 17-02-2024 for the appearance of you i.e., Opponent Nos.1,3 and 4 before the Deputy Registrar of Chits, Narasarao pet, O/o.District Registrar, Narasarao pet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 9/2022

బిట్వీన్ :
పులికొండ ప్రమీలాదేవి .... వాది
వర్సెస్
పుల్లపంతుల సోమేశ్వరరావు మరియు వగైరాలు .... ప్రతివాదులు

టు,
D1 : పుల్లపంతుల సోమేశ్వరరావు తండ్రి రామకృష్ణారావు, ఆర్/ఓ డోర్ నెం. 1-3-32, రైల్వేస్టేషన్ దగ్గర, సత్తెనపల్లి టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
D3 : పుల్లపంతుల వెంకట రమణమూర్తి తండ్రి : రామకృష్ణారావు, ఆర్/ఓ ప్లాట్ నెం.1-బి, డోర్ నెం. 5-72-57, రాగసుధా రెసిడెన్సీ, రెండవ లైను, పండరీపురం, గుంటూరు టౌన్ మరియు మండలం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పై నెంబరు గల దావాలో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 12-03-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీపై పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 12-03-2024

మారూరి లింగారెడ్డి,
వాది తరపు న్యాయవాది,
సత్తెనపల్లి.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.35/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.DAVULURI BANARASDAS AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.2. Mr. Dakkumadugula Balaiah, S/o. Venkaiah, W/As. Junior Asst., O/o. A.D. of Agriculture, Krosur Post & Mandal, Palnadu Dist. On Deputation A.D. of Agriculture, Vinukonda Post & Mandal, Palnadu Dist. R/o. D.No.11-13-37, Checkpost Bazar, ramireddypet, Narasaraopet, Palnadu Dist.
OPPONENT NO.4: MR.Bhattu Sadguna rao, S/o.Samiyelu, R/o.D.No.64-5-2023, Nagalakshmi Nagar, Old Guntur, Guntur.

Please take notice that the above dispute is filed against Opponent Nos.2 and 4 of you and 3 others for recovery of Rs.1,51,638/- (Rupees ONE LAKH FIFTY ONE THOUSAND SIX HUNDRED AND THIRTY EIGHT ONLY) and the same is posted to 17-02-2024 for the appearance of you i.e., Opponent Nos.2 and 4 before the Deputy Registrar of Chits, Narasarao pet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

మహారాజశ్రీ గుంటూరు నాలుగవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు,
ఓ.ఎస్. నెం: 42/ 2020
మరియు ఐ.ఏ. నెం: 95/2020

బిట్వీన్:
గుంటుపల్లి బక్కయ్య (డైడ్) మరియు 7 ఇతరులు .... వాదులు మరియు పిటీషనర్లు
ఎదిరి
మద్దిరాల సాంబశివరావు మరియు 2 ఇతరులు ... ప్రతివాదులు మరియు రెస్పాండెంట్లు

టు,
R-2/D-2: పోపూరి సత్యనారాయణ, తండ్రి సుబ్బయ్య, హిందువు, వయసు 47 సం.లు, సాకిన్: 2/12 బ్రాడీపేట, సత్య నివాస్ అపార్ట్మెంట్, ఫ్లాట్ నెం:405, గుంటూరు

పై నెంబరు దావాలో 2వ ప్రతివాదిగాను మరియు ఐ.ఎ.నెం: 95 / 2020 పిటిషనులొ 2 వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుంచి అనేక సార్లు సమన్లు/ నోటీసులు పంపినను మీరు తీసికొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ వార్తాపత్రిక ద్వారా మీకు దావా మరియు ఐ.ఎ.నెం: 95 /2020 గురించి తెలియజేయమని ది:29-02-2024 కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల పై నెంబర్ దావా ఓ.ఎస్. 42/2020 లోను మరియు ఐ.ఎ.నెం: 95 / 2020 పిటిషన్ లోను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయుచున్నాము.

వాయిదా తేది:29-02-2024

పి.రాజారావు,
పిటీషనర్లు /వాదులు తరపు న్యాయవాది,
గుంటూరు.
సెల్: 9985569554, 9490187849

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది

పల్నాడు జిల్లా,నరసరావుపేట మండలం, పెద్దరెడ్డిపాలెం గ్రామం, R/D.No 6-150A, కు చెందిన కొమ్మసాని లక్ష్మిరెడ్డి S/o వెంకటేశ్వర రెడ్డి అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా సత్తెనపల్లి రిజిస్ట్రార్ కార్యాలయంలో కొమ్మసాని వెంకటేశ్వరరెడ్డి S/o గురవారెడ్డి (లింక్ డాక్యుమెంట్ నెం.1530/1982)ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు 29-12-2023 న జిరాక్స్ నిమిత్తం పెద్దరెడ్డిపాలెం గ్రామం నుండి నరసరావుపేట రిజిస్ట్రార్ కార్యాలయం వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌లో లేదా 8184961656 నెం.లో సంప్రదించగలరు. సదరు లింక్ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగం పరిస్తే చట్ట పరంగా నేను తీసుకునే చర్యలకు బాధ్యులగుదురు.

IN THE COURT OF THE III rd ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S. NO. 308/2019

Between :
Bank of India, Vijayawada Branch, Rep. by its GPA Holder and chief Manager, Vijayawada .... Plaintiff
And
1) Vadlamudi Nova Venu, S/o Lakshmana Das Gandhi
2) Koduru Nagasrihitha S/o Nova Venu, D.No. 4-5-4/8, G1, Novabarath Apartment, 3rd Line, Near Navabharath Nagar, Near KKR Gowtham School, Guntur - 522 006.
.... Defendants 1 & 2

పై నెంబరు దావాను వాది బ్యాంకు వారు ప్రతివాదులపై దావాను దాఖలు చేసుకొని యున్నారు. సదరు దావాలో ప్రతివాదులు-1 మరియు 2 వార్లకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనని కారణంగా కోర్టువారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది. 9-2-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు ప్రతివాదులు 1, 2 లు స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన వలెను.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

విజయవాడ
ది.02-02-2024

P.Sridevi,
Advocate for Plaintiff
Vijayawada.

మెగా డీఎస్సీ పేరుతో దగా చేసిన జగన్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మెగా డీఎస్సీ పేరుతో యువతను జగన్మోహన్‌రెడ్డి దగా చేశారని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి వి.అజయ్ కుమార్ విమర్శించారు. ఈ మేరకు తెలుగు యువత ఆధ్వర్యంలో సత్తెనపల్లి తాలూకా సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద చెవులో పూలు పెట్టుకని శుక్రవారం నిరసన తెలిపారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ వేలాది టీచర్ పోస్టుల ఖాళీలు భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ విడుదల చేస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన జగన్.. సీఎం అయ్యాక ఐదేళ్లలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, నెలరోజుల్లో సిఎం కుర్చీ దిగే తరుణంలో నిరుద్యోగ యువతని మరోసారి మోసం చేసేందుకు ఫేక్ నోటిఫికేషన్ ఇచ్చారని మండిపడ్డారు. దొంగ నోటిఫికేషన్లతో మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి నిరుద్యోగులు, యువత తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్.రాఘువ యాదవ్, నాయకులు ఎన్.కార్తీక్, ఎం.నరేంద్ర, ఎం.కిషోర్, బి.శ్రీనివాసరావు, సదాశివరావు అలీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మెగా డీఎస్సీ పేరుతో యువతను మోసం చేసిన వైసిపికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు యువత సిద్ధంగా ఉండాలని టిఎన్ఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పల్నాడు రోడ్డులోని గడియార స్తంభం సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద చెవిలో పువ్వుతో నిరసన తెలిపారు. తెలుగు యువతరాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పొనుగోటి శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు నుగంటి భార్గవ్ సాయి, షేక్ నాగూర్, జి.శ్రీనివాసరెడ్డి, వీరయ్య, అబ్దుల్లా, బాలాజీ, కోటి, మణికంఠ, శివకృష్ణ పాల్గొన్నారు.

బేస్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు హయూమ్

ప్రజాశక్తి-ఈపూరు

జాతీయ స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల బేస్‌బాల్ పోటీలకు మండలంలోని ఎ.ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి షేక్ హయూమ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట్రావు శుక్రవారం తెలిపారు. జనవరి 31, ఫిబ్రవరి 1 వ తేదీన గుంటూరులోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల బేస్‌బాల్ పోటీల్లో హయూమ్ ప్రతిభ కనబరచి ఆల్ ఇండియా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. హయూమ్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థిని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ ఎం.రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్‌బి నాయక్, ఎం.దాస్, సిహెచ్ అరవింద్, షేక్ బాజీ, కె.వంశీ అభినందించారు.

డ్రైవర్లకు తరచూ ఆరోగ్య పరీక్షలు అవసరం

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు వాహన యాజమానులు కృషి చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె పరందామరెడ్డి అన్నారు. 35 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని జిల్లా రవాణా శాఖ శాఖ కార్యాలయంలో పాఠశాల,కళాశాలల బస్సు యజమానులు, ట్రాన్స్‌పోర్టు ఇన్‌ఛార్జులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. పరందామరెడ్డి మాట్లాడుతూ పాఠశాల పిల్లల రవాణా విషయంలో నిర్లక్ష్యం తగదని, బస్‌ల సామర్థ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. స్కూల్ బస్‌ల కండిషన్ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూల్ బస్ డ్రైవర్‌లకు తరచూ వైద్య పరీక్షలు చేయించాలని, డ్రైవర్ ఆరోగ్యంగా ఉన్నప్పుడే సురక్షితమైన డ్రైవింగ్ చేయగలరని చెప్పారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ స్కూల్ బస్‌ల నిబంధనలను వివరించారు. ప్రతి స్కూల్ బస్‌లో ప్రథమ చికిత్స కిట్, అగ్ని నియంత్రణ పరికరాలు ఉండాలన్నారు. ప్రతి బస్‌కు ఎమర్జెన్సీ డోర్ ఉండాలని, పరిమితికి మించి పిల్లలను ఎక్కించరాదని చెప్పారు. హెడ్ లైట్స్ సిగ్నల్ లైట్స్ వైపర్‌లు పనిచేసేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పిడుగురాళ్ల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శివనాగేశ్వరావు, రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ నవ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టి.కె పరందామరెడ్డి

కారంపూడి నూతన ఎంపీపీగా బొమ్మిన సావిత్రి అల్లయ్య

ప్రజాశక్తి - కారంపూడి

కారంపూడి ఎంపిపిగా బొమ్మిన సావిత్రి అల్లయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కాపు సామజిక తరగతికి చెందిన సావిత్రి అల్లయ్య వైసిపి ఆవిర్భావం నుండి ఆ పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల అనుచరులుగా కొనసాగుతున్నారు. ఎంపిపి పదవిని కాపులకు ఇవ్వాలని వైపిపి అధిష్టానం ఆదేశంతో సావిత్రి అల్లయ్యకు అవకాశం ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో మండలంలోని అన్ని ఎంపిటిసి స్థానాలను వైసిపి అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలుచుకున్నారు. తొలుత రెండేళ్ల ఎంపీపీగా రెడ్డి సామజిక తరగతికి చెందిన మేకల శారదశ్రీనివాసరెడ్డి అవకాశం ఇవ్వగా ఆ కాలం పూర్తవడంతో సావిత్రి అల్లయ్యను నూతనంగా ఎన్నుకున్నారు. నూతన ఎంపిపిని ఎమ్మెల్యే అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని, వైసిపి మరింతగా బలోపేతం అవడానికి కృషి చేస్తామని, ప్రజా సంక్షేమానికి పాటు పడతామని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కె.సుబ్రహ్మణ్యం, కె.ఎర్రగురువారెడ్డి, కారంపూడి ఎంపిటిసి షేక్ ఆరిఫ్ పాల్గొన్నారు.

నూతన ఎంపిపిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

చిక్కుడుకాయలు తిని 12 గొర్రెలు మృతి

ప్రజాశక్తి - బెల్లంకొండ

చిక్కుడు కాయలు తిని అస్వస్థతకు గురై 12 గొర్రెలు మృత్యువాత పడిన ఘటన మండలంలోని చంద్రాజుపాలెంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వైద్య సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెంపకందార్లకు భారీ నష్టమే తప్పింది. దీనిపై జీవాల పెంపకందార్ల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బాజీ, సైదయ్య, చిన్న సైదయ్య, నాగార్జున తదితరులు తమ గొర్రెలను మేపడానికి వెళ్లి గురువారం రాత్రి ఇంటికి తిరిగి వస్తున్నారు. చంద్రాజుపాలెం సమీపంలోని ఓ చిక్కుడు కాయ తోటలోకి వెళ్లి కాయలు తిన్న గొర్రెలు కొద్దిసేపటి తర్వాత ఒక్కొక్కటిగా పడిపోవడం గమనించిన పెంపకందార్లు అప్రమత్తమై వైద్య సిబ్బందికి కబురందించారు. రాజుపాలెం ఏడీ గాలం వీరయ్య, లైవ్‌స్టాల్ అసిస్టెంట్ టి.ఐతంరాజు హుటాహుటిన జీవాల పెంపకందార్ల ఇళ్లకు వచ్చి వైద్యసేవలు ప్రారంభించారు. అప్పటికే 12 జీవాలు మృత్యువాత పడగా 250 జీవాలకు సిబ్బంది వైద్యం అందించి కాపాడారు. మృతి చెందిన గొర్రెల్లో బాజీకి చెందిన 5, సైదయ్యకు చెందిన 5, చిన్న సైదయ్యకు చెందిన రెండు జీవాలు ఉన్నాయని. మృతి చెందిన వాటి విలువ రూ.3 లక్షల వరకూ ఉంటుందని, వైద్యసిబ్బంది సకాలంలో స్పందించకుంటే తాము భారీగా నష్టపోయేవారమని జీవాల పంపకందార్లు చెప్పారు. రాత్రి 8.30 గంటల నుండి 12 గంటల వరకూ వైద్యసేవలు అందించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. చిక్కుడు కాయలు తిన్న కారణంగా జీవాల కడుపులో గ్యాస్ ఏర్పడి కడుపు ఉబ్బరం రావడం వల్లే కొన్ని చనిపోయాయని వైద్యులు నిర్ధారించారు.

2న మెగా అప్రెంటిస్ మేళా

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక ఆర్‌ఐటిఐ కళాశాలలో ఈనెల 12న నిర్వహించే మెగా అప్రెంటిస్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సి.హెచ్.ఎస్.వి ప్రసాద్‌బాబు కోరారు. ఈ విషయమై ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఏడాది లేదా రెంటేళ్లపాటు ఏదైనా ఐటిఐ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులు జాబ్ మేళాకు హాజరు కావొచ్చన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మేళాకు ఆసక్తి ఉన్నవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

రాయవరం పాఠశాలలో హ్యాండ్‌వాష్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక పాఠశాలలో వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మించిన హ్యాండ్‌వాష్ స్టేషన్‌ను మండల విద్యాధికారి ఎ.సురేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హ్యాండ్‌వాష్‌తోపాటు వాన నీటిని సంరక్షించేలా నిర్మాణం ఉందని, ఇలాంటి వాటిని అన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్లాక్ కో-ఆర్డినేటర్ ఎం.గురుప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో వాటర్ సెక్యూరిటీ బడ్జెట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వచ్చేనెలవరకూ ఇది ఉంటుందని చెప్పారు. భూగర్భ జలాలు పెరిగే నిర్మాణాలు-3, వాన నీటిని వాడుకునే నిర్మాణాలు-2 చేపట్టామన్నారు. ఎస్సీ కాలనీలో 81 కుటుంబాలకు నీరు అందిస్తున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా ఎంఇఒ ఇటీవల జిల్లాస్థాయిలో ప్రతిభా పురస్కారం అందుకున్నందుకుగాను ఆయన్ను ఉపాధ్యాయులు సత్కరించారు. సర్పంచ్ పి.సుందరలీలా, హెచ్‌ఎం రాత్యానాయక్, వాటర్ ఎయిడ్ సిబ్బంది రాజశ్రీ, రవివర్మ, లక్ష్మణరావు, వెంకటరెడ్డి, ఎంపిటిసి ఎం.వెంకటేశ్వర్లు, స్థానికులు వెంకటేశ్వరరెడ్డి, ముత్తయ్య పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో ఆదాయం మెండు

ప్రజాశక్తి - నుజెండ్ల

మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు చిరు ధాన్యాలు సాగుతో మేలైన దిగుబడులు సాధించవచ్చని వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు బోయపాటి రవిబాబు అన్నారు. మండల కేంద్రమైన నూజెండ్ల రైతు భరోసా కేంద్రంలో 'చిరుధాన్యాల సాగు - ప్రాముఖ్యత'పై రైతులకు శుక్రవారం శిక్షణిచ్చారు. కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి సుగుణాబేగం అధ్యక్షత వహించగా ఎడిఎ మాట్లాడుతూ కనీస మద్దతు ధరను జొన్న, మొక్కజొన్న, సజ్జ,రాగి పంటలకు ప్రకటించగా, కొన్ని చిరుధాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తోందని తెలిపారు. ముతక ధాన్యాలతో పాటు చిరుధాన్యాలు సాగు చేయడం వలన అటు రైతులకు, ఇటు వినియోగదారులకు మేలు జరుగతుందన్నారు. ఏరువాక కేంద్రం, పల్నాడు జిల్లా ప్రధాన శాస్త్రవేత్త, కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వరప్రసాద్‌రావు మాట్లాడుతూ 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో ముందస్తు పంటల ప్రణాళికలో భాగంగా జొన్న, మొక్కజొన్న, సజ్జ వంటి ముతక ధాన్యాలతో పాటు కొర్ర, రాగి, వరిగలు, అండుకొర్రలు, సామలు వంటి చిరుధాన్యాలు సాగును రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఒక ఎకరం వరికి వాడే నీటితో నాలుగు ఎకరాలు చిరుధాన్యాలు సాగు చేయవచ్చని తెలిపారు. తక్కువ వ్యయంతో రైతులకు ఎక్కువ ఆదాయం చిరు ధాన్యాలు సాగుతో సాధ్యమవుతుందన్నారు. ఏరువాక కేంద్రం, పల్నాడు జిల్లా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ పంటల సరళిలో చిరుధాన్యాలు వలన కలుగు ఉపయోగాలు, ఆధునాతన వంగడాలు, పురుగులు, తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. ఈ పంటలకు కేవలం 8 కిలోల నత్రజని,8 కిలోల భాస్వరాన్ని అందించే ఎరువులు వేస్తే సరిపోతుందని, చీడపీడలు ఎక్కువగా ఆశించవు కనుక పురుగు మందులపై పెట్టే ఖర్చు తగ్గించుకోవచ్చని వివరించారు. ఏవో సుగుణా బేగం మాట్లాడుతూ నాఫెడ్ ద్వారా కందులు కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. ఈ-క్రాప్ నమోదు కోసం రైతులకు 15వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఎల్.ఎలీషా, గ్రామ వ్యవసాయ సహాయకులు జి.మౌనిక, హిమబిందు, కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
శనివారం 3 ఫిబ్రవరి 2024

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

రాజధానిలో పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - తుళ్లూరు

అసెంబ్లీలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికులు శుక్రవారం ధర్నా కు దిగారు. సిఐటియు రాజధాని డివిజన్ కమిటి ఆధ్వర్యంలో అసెంబ్లీ దగ్గర నుంచి మల్కాపురం జంక్షన్ వరకు ప్రదర్శన జరిపారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కమిటి కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడుతూ,అసెంబ్లీ ప్రారంభం దగ్గర నుంచి ఇప్పటివరకు కార్మికుల నిర్వహణ ఏజెన్సీకి చెందిన నలుగురు కాంట్రాక్టర్‌లు మారారని చెప్పారు. కాంట్రాక్టర్ లు మారినప్పుడల్లా కార్మికులకు అనేక ఇబ్బందులు ఎదురవు తున్నాయని చెప్పారు. కాంట్రాక్టర్ లు మారారని చెబుతూ కార్మికులకు నెలల తరబడి పీఫ్ , ఈ ఎస్ ఐ, జీతాలను ఎగ్గొట్టడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. గత ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులను ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లోకి తీసుకుంటామని నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పారని, అధికారంలోకి వచ్చాక చెప్పిన మాటను మర్చిపోయారని అన్నారు.అసెంబ్లీ లో పనిచేసే పారిశుధ్య కార్మికులు సి ఆర్ డి ఎ పరిధిలో పనిచేస్తున్నందున సి ఆర్ డి ఎ కమిషనర్, పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు

పారిశుధ్య కార్మికుల ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు రాజధాని డివిజన్ కమిటి కార్యదర్శి ఎం భాగ్యరాజు

సురేష్ ను కలిసి సమస్యల పై వినతిపత్రం ఇవ్వడం జరిగిందని భాగ్య రాజు చెప్పారు. గత సెప్టెంబర్ లో పేర్ని నాని తో కలిసి సిఎం కు కూడా విన్నవించామని చెప్పారు.ఐదు నెలలు గడిచినా ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలూ లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇప్పటి కైన స్పందించి పారిశుధ్య కార్మికులను ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ లోకి తీసుకోవాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి

ప్రజాశక్తి మంగళగిరి

ఈ సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి సిపిఎం కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జీ రామన్న అన్నారు. శుక్రవారం రాత్రి మంగళగిరి సిపిఎం కార్యాలయంలో మంగళగిరి పట్టణ కమిటీ సమావేశం వివి జవహర్లాల్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రామన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరల అధికారంలోకి రావడానికి హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. 16వ తేదీన జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని అన్నారు. ప్రజల కోసం పనిచేసే సిపిఎం కు ప్రజలు విరాళాలు ఇచ్చి అండగా నిలబడాలని ప్రజలను కోరారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగేయ, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత

మంగళగిరి పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జీ రామన్న

కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, పట్టణ నాయకులు ఎం చలపతిరావు, ఎస్ వెంకటేష్, జె శివ భవనారాయణ, జే బ్రాహ్మణి, కే నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సిఐగా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి తాలూకా సర్కిల్ ఇనస్పెక్టర్‌గా టి వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో ప్రకాశం జిల్లా ఒంగోలు వన్ టౌన్ నుంచి తెనాలి వచ్చినట్ల సిఐ తెలిపారు. గతంలో తెనాలి రూరల్ సిఐ గా విధులు నిర్వర్తించిన కె శ్రీనివాసరెడ్డి స్పెషల్ బ్రాంచ్ సిఐ గా బాపట్లకు బదిలీపై వెళ్లిన సంగతి తెలిసిందే. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపడతా మన్నారు. అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

తెనాలి ఎంపిడిఒగా కావూరి శిల్ప

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండల అభివద్ధి అధికారిగా కావూరి శిల్ప బాధ్యతలు స్వీకరించారు. ఎన్టిఆర్ జిల్లా కంచికచర్ల మండలంలో ఎంపిడిఒ గా విధులు నిర్వహించి తెనాలి బదిలీపై వచ్చినట్లు శిల్ప తెలిపారు. అనంతరం తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎమ్మెల్యే ను కలిసిన నూతన ఎంపిడిఒ

కుమార్ పంప్స్ ఆవరణలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి తెనాలి :ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం సుల్తానాబాద్ ఇండస్ట్రియల్ ఎస్టేట్లోని కుమార్ పంప్స్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రముఖ పరిశ్రామికవేత్త కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. శిబిరంలో చైతన్య కళాశాల విద్యార్థులతో పాటు కుమార్ పంప్స్ సిబ్బంది రక్తదానం చేశారు. చైతన్య కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్ 77వ సారి, కుమార్ పంప్స్ సిబ్బంది ఆరాధ్యుల సునీల్ 25వ సారి, పిఎస్ఆర్ మోహన్ 10వసారి రక్తదానం చేయడం విశేషం. ఈ క్యాంపును కొత్త కష్ణ కుమార్, కొత్త శ్రీనివాసరావు, హరి బాబు, ఇంచార్జి నాగ మల్లేశ్వరరావు, ఎన్వి ప్రసాద్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో గుంటూరు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు డాక్టర్ మేడూరు భాస్కర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎస్కే జానీ రసూల్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది, రెడ్ క్రాస్ తెనాలి చైర్ పర్సన్ ముమ్మనేని భానుమతి, కోశాధికారి నాళం శ్రీమన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.

కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన రత్న

ప్రజాశక్తి మంగళగిరి

నగరంలోని ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్ కమాం డెంట్ గా వి రత్న నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం బెటాలియన్ కార్యాలయంలో రత్న కమాండెంట్ గా బాధ్యతలు స్వీకరించారు. తొలుత బెటాలియన్ సిబ్బంది నూతన కమాండెంట్ రత్నకు

గౌరవ వందనం చేశారు. బాధ్యతలు స్వీకరించిన కమాండెంట్ రత్నను పలువురు బెటాలియన్ అధికారులు, సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

ప్రమాద భరితంగా రహదారి..

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి మంగళగిరి

పట్టణంలోని పాత మంగళగిరి శ్రీ సీతారాన స్వామి కోవెల నుండి గౌతమ బుద్ధ రోడ్డుకు చేరుకునే రహదారి ప్రమాద భరితంగా మారింది. ఈ మార్గంలో పైప్ లైన్ ఏర్పాటు కోసం గతంలో గుంతలు త్రవ్వారు. ఆ తరువాత పూడ్చ కుండా వదిలేశారు. పలు చోట్ల కల్వర్టుపై మూతలు పగిలి పోవటంతో పరిస్థితి ప్రమాద భరితంగా మారింది. దీని వల్ల ఇటుగా రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఇప్పటికే పలువురు గాయపడ్డారని స్థానికులు

వాపోతున్నారు. కార్పొ రేషన్ అధికారుల దష్టికి అనేక సార్లు తీసుకెళ్లినప్పటికీ ఏ మాత్రం స్పందించడం లేదని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతు న్నారు.

ఈ డ్రెయినేజీనిశుభ్రం చేయించండి సారూ...

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేట రెండో లైను, మూడో అడ్డరోడ్డు వద్ద డ్రైనేజీ నీరు పెద్ద ఎత్తున పొంగిపొర్లి రోడ్డుపైకి వచ్చింది. దీంతో ప్రజలు ఆ రోడ్డులో ప్రయాణించలేకపోతున్నారు. స్థానిక ప్రజలు దుర్వాసన భరించలేకపో తున్నారు. జిఎంసి అధికారులు స్పందించి శుభ్రం చేయించాలని ప్రజాలోచన వేదిక అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. మురుగునీరు రోడ్డుపైకి రావటంతో రోడ్డు మొత్తం పూర్తిగా బ్లాక్ అయ్యింద న్నారు. రెండు, మూడు లైన్లలో ఉండే హోటళ్ళ నుండి వెలువడే వ్యర్థాల ద్వారా తీవ్ర దుర్గంధం వ్యాపిస్తుందన్నారు. వాహనాలు, పాదచారులు ప్రయాణించే వీలు లేక, పక్క దారిలో వెళుతున్నారన్నారు.శానిటరీ సిబ్బంది

నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. సైడు కాల్వలు పూడికలు తీయకపోవటంతో ఈ పరిస్థితి దాపురించిందన్నారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి సైడు కాల్వల్లో పూడుకుపోయిన వ్యర్థాలు తొలగించాలని, రోడ్డుపై చేరిన మురికి నీటిని శుభ్రం చేయాలని రాజేంప్రసాద్ కోరారు.

బహుమతులు అందజేస్తున్న సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్

క్రీడా పోటీలకు విద్యార్థులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి తెనాలి

విద్యార్థులను విభిన్న ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంతో పాటు క్రీడా సాంస్కృతిక రంగాల్లో ప్రోత్సహించడం అభినంద నీయమని సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. స్థానిక నాజర్ పేట మిషన్ కాంపౌండ్ లోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు శుక్రవారం ఏర్పాటుచేసిన బహుమతి పంపణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కరస్పాండెంట్ సూరజ్ మోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పోటీ ప్రపంచానికి దీటుగా విద్యార్థులు ఎదగాలని, దానికి తగిన విధంగా ప్రోత్సహిస్తున్న యాజమాన్యం తీరు అభినందనీయమన్నారు. క్రీడలు సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయన్నారు. సూరజ్ మోహన్ మాట్లాడుతూ ఫ్యాన్సీ డ్రెస్, సింగింగ్, చిత్రలేఖనం, క్విజ్, క్రీడలు, రైమ్స్ లో నిర్వహించిన పోటీలలో 456 మంది బహుమతులు గెలుచుకున్నారన్నారు. విజేతలకు షీల్డు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రసాద్, డైరెక్టర్ యాని అరుణలత, ప్రిన్సిపల్ బి. వినీల తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న రేంజ్ ఆఫీసర్ పోతురాజు తదితరులు

ఘనంగా ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం

ప్రజాశక్తి తెనాలి :ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పెదకాకాని మండలం ఉప్పలపాడు పక్షుల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ మహబూబ్ భాషా ఆదేశాల మేరకు గుంటూరు రేంజ్ ఆఫీసర్ పోతురాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు చిత్తడి నేలలు అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీలను జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు టీజేఎస్ స్వరూపరాణి, పి రామారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చిత్తడి నేలల దినోత్సవం పోస్టర్ను రేంజ్ ఆఫీసర్ పోతురాజు ఆవిష్కరించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు పక్షుల కేంద్రం చైర్మన్ పెరుమాళ్ళ అనిల్ కుమార్, డిఆర్ఓ వెంకటేశ్వరరావు, బీట్ అధికారి సంతోష్, ఉపాధ్యాయులు టీజేఎస్ స్వరూప రాణి, పి రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి: క్షీణించిన మడ ప్రాంతాలలో మడ అడవులను మెరుగుపరచడానికి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అదనపు ప్రధాన అటవీశాఖ సంరక్షణ అధికారి డాక్టర్ శాంతి ప్రియ పాండే, రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ చిరంజీవి చౌదరి అన్నారు. మంగళగిరిలోని అటవీ శాఖ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి ప్రియ చిరంజీవి చౌదరి మీడియాతో మాట్లాడుతూ అటవీ ప్రాంతాల వెలుపల ఉన్న మడ అడవులను రక్షణ పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. చిత్తడి నేలలు అధిక ఉత్పాదకత జీవశాస్త్రపరంగా వైవిధ్యమైన వ్యవస్థలు భూమి జల నివాసాలు కలుస్తాయి. అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ మీడియా సమావేశంలో అటవీశాఖ చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

12న ప్రభుత్వ ఐటిఐలో అప్రెంటీస్ జాబ్ మేళా

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక ప్రభుత్వ ఐటిఐ కాలేజి ఆవరణలో ఈ నెల 12వ తేదిన ఉదయం 10 గంటల నుండి జరిగే అప్రెంటీస్ జాబ్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సిహెచ్ఎస్వి ప్రసాద్‌బాబు అన్నారు. ఏదైనా ఐటిఐ కోర్సులో సంవత్సరం లేదా రెండేళ్ళు పూర్తి చేసిన విద్యార్థులు ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని అన్నారు. జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీ లకు చెందిన వారు వస్తారని, అన్ని రకాల ట్రేడ్స్ వారు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎస్సీ సెల్ నాయకులు

అబ్బూరులో దళిత చైతన్య యాత్ర

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

దళితులకు సంబంధించిన 27 పథకాలను రద్దు చేస న సిఎం జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారని ఎస్సీ సెల్ నాయ కులు విమర్శించారు. మండలంలోని అబ్బూరులో టిడిపి ఆధ్వర్యంలో దళిత చైతన్య యాత్ర శుక్రవారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి దళితులను మోసం చేస్తున్న విధానాన్ని, జగన్ ప్రభుత్వం రద్దు చేసిన 27 ఎస్సీ పథకాలను కర పత్రాల్లో పొందుపరిచి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గ్రామ నాయకులు ఎం.వసంతరావు, జి. రమేష్, తెలుగు దేశం పార్టీ ఎస్సి సెల్ నాయకులు బి.సంగీత రావు, జి.ఆశీర్వా దం, బి.కాంతారావు, బి.నాగరాజు, సిహెచ్ చంటిబాబు, వి.వెంకట్రావు, బి.ఏలియా, బి.ప్రభుదాసు పాల్గొంటారు.

కొనసాగుతున్న పాదయాత్ర

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బొర్రా వెంకట అప్పారావు చేపట్టిన పాదయాత్ర రెండో రోజైన శుక్ర వారం సత్తెనపల్లి పట్టణానికి చేరింది. యర్రగుంటపాడు నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర వడ్డవల్లి వరకు కొన సాగింది. బొర్ర వెంకట అప్పారావుతో పాటు జనసేన కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్యం ఉంటే విజయం సాధ్యం

ప్రజాశక్తి-పెదకూరపాడు

విద్యార్థులు లక్ష్యం నిర్ణయించుకుంటే ఉన్నత స్థాయిలో విజయం సాధ్యమవుతుందని సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బా రావు అన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్లూరులోని శ్రీ వివేకానంద విద్యానికేతన్ హై స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో ఉన్నత శిఖరాలు సాధించా రన్నారు. పిల్లలను శక్తివంతంగా మార్చినప్పుడు మాత్రమే అద్భుతమైన ఫలితాలు వస్తాయని, దానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. శ్రీ వివేకానంద విద్యా నికేతన్ చైర్మన్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమన్నారు. ఎంఇఒ ప్రసాదరావు మాట్లాడుతూ సమయం చాలా విలువైందన్నారు. విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజయవాడకు చెందిన శారద విద్యాసంస్థల నిర్వాహకులు అప్పలరాజు, భాస్కర్ రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష పాల్గొన్నారు.

భార్యను హతమార్చిన భర్త

ప్రజాశక్తి - వినుకొండ

కట్టుకున్న భార్యను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భర్త అతికిరాతంగా హత్య చేసిన సంఘటన వినుకొండ పట్ట ణంలోని మసీదు మాన్యంలో గురు వారం అర్ధరాత్రి జరిగింది. పట్టణ సిఐ ఎస్ సాంబశివరావు తెలిపిన వివరాల ప్రకారం మసీదు మన్యం 16వ లైన్ లో నివాసం ఉంటున్న అంగలకుదురు పోతులూర య్య తన భార్య నాగేశ్వరి (32)నీ ఇనుప గడ్డ పారతో కొట్టి చంపాడు. భార్యపై అను మానంతో పోతులూరయ్య హత్యకు పాల్పడినట్లు తెలు స్తుందన్నారు. పోతులూరయ్య బొల్లాపల్లి మం డలం పలుకూరుకి చెందిన వాడని, కార్పెంటర్ గా పనిచేస్తూ మసీదు మన్యంలో నివసిస్తున్నట్లు చెప్పారు. ఈ దంప తులకు సంతానం లేకపోవడంతో ఏడేళ్ల పాప తులసిని దత్తత తీసుకొని పెంచుకుంటున్నట్లు తెలి పారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా ప్రాం తాన్ని గురువారం అర్ధరాత్రి పరిశీలించి వివ రాలు సేకరించినట్లు చెప్పారు. హత్యకు పాల్పడ్డ పోతులూరయ్య పరారీలో ఉన్నట్లు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

సత్తెనపల్లిలో ఒకరు దారుణ హత్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

మృతుడు చెన్నంశెట్టి రామకృష్ణ

ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వెనుక గురువారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివ రాలను పట్టణ సిఐ ప్రభాకర్ తెలియ జేశారు. మృతుడు చెన్నం శెట్టి రామకృష్ణ (45). పట్టణంలోని పార్కు వద్ద నివసిస్తు న్నాడని, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. ఆయన హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, నేర పరిశోధనలో భాగంగా ఇప్పటికే క్లూస్ టీమ్ డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగినట్లు చెప్పారు మృతుడు రెండవ సోదరి అరే పద్మ ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. రామకృష్ణ భార్య ఆదిలక్ష్మి గతంలో మృతి చెందింది. రామకృష్ణ కుమార్తెలు ఇద్దరు నందిగంలోని అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నారని అన్నారు. ఈ హత్య కేసు మిస్టరీ ఛేధించి హంతకులను అరెస్టు చేస్తామని చెప్పారు.

'బీసీలపై ఎమ్మెల్యే కాసుకు చిత్తశుద్ధి లేదు'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు

గురజాలకి చెందిన బీసీ కులస్తుడు 12వ వార్డు కౌన్సిలర్ భర్త నీలం రాజుని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి బెదిరించే ధోరణిలో మాట్లాడడాన్ని బీసీ సంక్షేమ సంఘం నిరసించింది. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీలు పట్ల ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని అన్నారు. అదే అగ్రకులానికి సం బంధించిన వ్యక్తులతో ఆయన ఆ విధంగా దురుసుగా మాట్లాడగలరా అని ప్రశ్నించారు. గురజాల మున్సిపాలిటీలో 20 వార్డులు ఉన్నాయని, ఆయా వార్డులకు సంబంధించిన వైసిపి కౌన్సిలర్లకు డబ్బులు 'మీరు ఇవ్వలేదా? మీ పార్టీ గెలుపు కోసం ఇచ్చారు. అతని కుటుంబ ఖర్చులకు వ్యక్తిగతంగా ఇవ్వలేదు కదా' అని అన్నారు.ఎన్నికల కోసం తొమ్మిది లక్షలు డబ్బులు ఇచ్చాము కక్కిస్తామని బెదిరింపు ధోరణిలో మాట్లాడాన్ని చూస్తుంటే బీసీలు పట్ల ఎమ్మెల్యేకు ఎంత నిబద్ధత ఉందనేది అర్థమవు తుందన్నారు. వడ్డెర్లకు క్వారీలు లీజు లిప్పించి అధిపతులుగా చేస్తామని చెప్పి, అదే వడ్డెరలను మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు బీసీలకు రాజకీయ చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రాజకీయ పార్టీ పై ఉందని గుర్తు చేశారు బీసీలపై దాడులు చేస్తూ ఉంటే ఊరుకునేది లేదని, రాబోయే ఎన్నికల్లో బీసీలు అంతా కలిసి సంఘటితంగా పోరాడి మిమ్మల్ని గద్దె దింపుతామని అన్నారు. కార్యక్రమంలో గుం జాల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షులు కె.కొండలు, పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షులు వై. కొండలు గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దూదేకుల ఖాసీం సైదా, నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ దూదేకుల సలీం పాల్గొన్నారు.

ఎంపీడీఓ గా డి. సుబ్బారావు బాధ్యతలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పిడుగురాళ్ల మండల ఎంపీడీవోగా డి.సుబ్బారావు శుక్రవారం పదవీ బాధ్యతను చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బారావును ఎంపిపి అల్లు సత్య వతి పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మూడేల వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపిపి జి.అనసూయ వెంకటేశ్వరరెడ్డి సన్మానించారు. కృష్ణాజిల్లా గూడూరు నుంచి పిడుగురాళ్ల మండలం ఎంపీడీవో గా సుబ్బారావు ఇక్కడికి వచ్చారు.ప్రస్తుతం పిడుగురాళ్ల ఎంపీడీవో గా చేస్తున్న కాశయ్య ప్రకాశం జిల్లా కు బదిలీపై వెళ్లారు.

'ఆర్యవైశ్యులకు కనీసం 10 సీట్లు కేటాయించండి'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రానున్న ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు ఏ పార్టీ నుండైనా సరే కనీసం 10 సీట్లు కేటాయించాలని పల్నాడు జిల్లా ఆర్యవైశ్య నాయకులు నిర్మల శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో ఆర్యవైశ్యులు కృషి చేస్తున్నారని, ఆర్యవైశ్యులను రాజ కీయంగా ఎదిగేలా ప్రోత్సహించాలని, పల్నాడు జిల్లాలో ఆర్యవైశ్యులకు ప్రస్తుత పార్టీల నుండి కనీసం ఒక సీట్ అయినా కేటాయించాలని కోరారు.

అండగా ఉంటా : జూలకంటి

ప్రజాశక్తి-రెంటచింతల

ఒకసారి గెలిపించాలని ప్రజలకు అందుబాటులో ఉండి అండగా ఉంటానని టిడిపి మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. శుక్రవారం రెంటచింతలలోనే 174 వ కానుక మాత తిరుణాళ్లలో ఆయన పాల్గొన్నారు. అనం తరం తుమ్మ జోజిరెడ్డి నర్సరీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి గ్రామాల్లో తాగునీటి కొరతను నివా రించలేకపోయారని ఎమ్మెల్యేను దుయ్య బట్టారు చంద్రబాబు నాయుడు 4వసారి సీఎం కాగానే సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని హామీని ఇచ్చారు. బీసీ నేత లను చంపడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మండ పడ్డారు టిడిపి-జనసేన కూటమి 140 స్థానాల్లో అధికారంలోకి రాబోతోందని జోస్యం చెప్పారు. బ్రహ్మారెడ్డి సమక్షంలో టి.జోజిరెడ్డి, ఎం. రాయపరెడ్డి, ఎ.చిన్న వెంకటేశ్వర్లు, కె.శౌరెడ్డి,టి. అనిల్ , ఎ.బస్విరెడ్డి టిడిపిలో చేరారు.

వైసిపి అరాచకాలను తిప్పి కొట్టాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

వైసిపి అరాచకాలను టిడిపి నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు తిప్పి కొట్టాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శు క్రవారం స్థానిక సాయి శ్రీని వాస కళ్యాణ మండపంలో పార్టీ నాయ కులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడారు. కార్య క్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత ఓటు హక్కుతో రాష్ట్రాన్ని పునర్నిర్మించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యువత ఓటు హక్కుతో రాష్ట్రాన్ని పనర్నించాలని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ పిలుపు నిచ్చారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మొదటి సారి ఓటు వేయబోయే యువత రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే, నిరుద్యోగ సమస్యలు, విద్య, వైద్యం, న్యాయం, భద్రత అందించగలిగే వారికే ఓటు వేయాలన్నారు. తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కె.కోటిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కె.హనుమంతరావు, మహిళా అధ్యక్షురాలు డి. ఉదయశ్రీ, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి పి.శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకులు జి. శ్రీనివాసరెడ్డి, వై.భార్గవ్ సాయి, ఎం.వీరయ్య, శివకృష్ణ, పఠాన్ అబ్దుల్, బాలాజీ, కోటి, మణికంఠ పాల్గొన్నారు.

డి.ఎస్.సి శిక్షణపై నూతన బ్యాచ్‌లు

శ్రీ హరిణి అకాడమీ డైరెక్టర్ కంచర్ల నరేంద్ర

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థులు శిక్షణ కోసం హైద రాబాద్, విజయవాడ, గుంటూరు వంటి మహా నగ రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నరసరావు పేటలో ఢిల్లీ స్థాయి ఫ్యాకల్టిలతో శ్రీ హరిణి అకాడమీలో శిక్షణ ఇస్తున్నామని శ్రీ హరిణి డియస్సి, సివిల్స్ అకాడమీ డైరెక్టర్ కంచర్ల నరేంద్ర తెలిపారు. స్థానిక అరండల్‌పేటలోని శ్రీహరిణి డీఎస్సీ అకాడమీలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న అభ్యర్థుల లక్ష్యానికి తమ అకాడమీ బాటలు వేస్తుందన్నారు. ఇప్పటికే తమ అకాడమీలో శిక్షణ పొందిన ఎంతో మంది అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగానికి సన్నద్ధమయ్యే అభ్యర్థుల కోసం తమ అకాడమీలో శనివారం నుండి నూతన బ్యాచ్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

బీసీ సంఘాల హర్షం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వైసిపి నర్సరావుపేట పార్ల మెంట్ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన అనిల్‌కుమార్ యాదవ్‌ను ప్రకటించడంపై బిసి సంఘాలు సంతోషం వ్యక్తం చేశారు. పట్టణంలోని తాలూకా సెంటర్‌లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘాలు నాయకులు మాట్లాడుతూ వైసిపికి బీసీ సంఘాల తరుపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. బీసి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. కార్య క్రమంలో కంటూ వెంకట్రామయ్య, బి.కమలాకర్, కుమ్మరి దస్తగిరి,గుంజి విజయ్,పులహరి బానోజి,బాదరబోయిన శ్రీను తదితరలుఉ పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న టిఎన్ఎస్ఎఫ్, జనసేన నాయకులు, కార్యకర్తలు

మెగా కాదు దగా డీఎస్సీ

గుంటూరు లో తెలుగు యువత వినూత్న నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

మెగా డిఎస్సీ ఇస్తామని, 6100 పోస్టులతో ఇచ్చింది దగా డిఎస్సీ అని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి అన్నారు. అరకొర పోస్టులతో డిఎస్సీ ప్రకటించటాన్ని నిరశిస్తూ టిఎన్ఎస్ఎఫ్, జనసేన ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కోళ్లను వేలాడదీసి, విస్తరలో ఒట్టి అన్నం తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ ప్రతి ఏటా డిఎస్సీ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ ప్రకటించకుండా ఎన్నికల వేళ తక్కువ పోస్టులతో ప్రకటన చేయటం మోసపూరితమని విమర్శించారు. రాష్ట్రంలో 23వేల ఖాళీలు ఉన్నాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటన్నిటినీ భర్తీ చేస్తామని మోసం చేశారన్నారు. నాలున్నరేళ్లలో ఖాళీల సంఖ్య మరింత పెరిగి ఉంటుందన్నారు. ఖాళీలలో సగం కూడా భర్తీ చేయట్లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఖాళీలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ తదితరులు ప్రసంగించారు.

ఇంటింటి అవగాహనలో జిల్లా మలేరియా అధికారి, బృందం

దోమల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి తెనాలి

దోమలను అరికట్టేందుకు మలేరియా విభాగం చేస్తున్న కృషికి ప్రజల సహకారం కూడా అవసరమని జిల్లా మలేరియా అధికారి టి మురళీకృష్ణ అన్నారు. మలేరియా విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని అయితానగర్, ఎడ్లపాటి వెంకట్రావు కాలనీలలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. ఇంటింటికి దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులపై అవగాహన కలిగిస్తూ కరపత్రాలను పంచారు. ఆయా వ్యాధులపై అవగాహన కలిగించేందుకు వీధులలో గోడ ప్రతులను అంటించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ ఎక్కడ నీటి నిల్వలు ఉంటాయో అక్కడ దోమలు గుడ్లు పెడతాయని, ఆ గుడ్లు దోమలుగా మారి వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని, నివాస ప్రాంతాలలో ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమతెరలను వాడాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి సిహెచ్ ప్రభాకర రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్ ఉమాకాంత్, ఎ బాలచంద్రమౌళి, వంగల పున్నారెడ్డి, డి శ్రీనివాసరావు, బి మల్లేశ్వరరావు, డి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారానే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో 35వ జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరం, రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఉప రవాణా కమిషనర్ కరీంతో కలిసి ప్రారంభించారు. జిజిహెచ్ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, శంకర్ నేత్రాలయం వారిచే ఏర్పాటు చేసిన కంటి పరీక్షల శిబిరాన్ని పరిశీలించి ప్రైవేట్ స్కూల్ వాహనాల డ్రైవర్లతో మాట్లాడారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి కళ్ళజోళ్ళు వైద్య శిబిరంలో అందించడం జరుగుతుందని ఉప రవాణా కమిషనర్ కరీం కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడమే ముఖ్య ఉద్దేశంగా జనవరి 20 నుండి ఫిబ్రవరి 19వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు జిల్లాలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మొక్కలను నాటారు. కార్యక్రమంలో రీజనల్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీకష్ణవేణి, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

కంటి వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న కలెక్టర్ తదితరులు

పోటీల ద్వారా ప్రతిభకు మెరుగులు

ప్రజాశక్తి-గుంటూరు

పోటీలలో పాల్గొనటం వల్ల ప్రతిభకు మెరుగులు దిద్దుకోవచ్చని ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జెసి లా కాలేజిలో మూడవ జాతీయ స్థాయి ముట్కోట్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు తమ పరిజ్ఞానాన్ని గ్రామీణులకు అందజేసినప్పుడు కలిగే మానసిక ఆనందం మాటలకు అందనిది అన్నారు. దేశంలో లక్షల్లో ఉన్న పెండింగ్ కేసులను పరిష్కరించటంలో న్యాయవాదులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పుస్తక పఠనం ద్వారా అపరిమిత పరిజ్ఞానాన్ని పొందవచ్చని చెప్పారు. కావున గ్రంధాలయాలను వినియోగించుకోవాలన్నారు. నాగార్జునా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే దేశ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనటం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. కళాశాల కార్యదర్శి వేమన కుప్పుస్వామి మాట్లాడుతూ న్యాయవాదులకు నిశిత పరిశీలన చాలా అవసరం అని చెప్పారు. దేశంలోని 32 కాలేజిల నుంచి న్యాయ విద్యార్థులు పోటీలకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టినేని సుధాకర్ బాబు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, నాగార్జునా ఎడ్యుకేషన్ సొసైటీ పాలక మండలి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హేమచంద్రారెడ్డి

పర్యటనలో కమిషనర్ శేషన్న, సిబ్బంది

పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి తెనాలి

పట్టణంలో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న శుక్రవారం పరిశీలించారు. కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి పట్టణంలోని రెండు, మూడు శానిటరీ డివిజన్లలో ఆయన పర్యటించారు. ఇంజనీరింగ్ సిబ్బంది, సానిటరీ ఇనస్పెక్టర్‌లతో కలిసి పర్యటించిన ఆయన ప్రజలతో మాట్లాడారు. బుర్రిపాలెం రోడ్డు, నాజరుపేట, కొత్తపేట ప్రాంతాలలో తాగునీటి సరఫరా సకాలంలో జరుగుతుందా అని ఆరా తీశారు. పైపులైన్ల మరమ్మతులుంటే తక్షణమే చేపట్టాలని, గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని డిఈలను ఆదేశించారు. అలాగే టీ స్టాల్స్ నిర్వాహకులు విదిగా డస్టబిన్ ఉపయోగించాలని, టీ కప్పులు కాలువలో వేయరాదని, వ్యర్థాలను చెత్త సేకరణ వాహనాలకు అందించాలని కోరారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయాలని శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజూ నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలని నిర్దేశించారు. ఆయన వెంట డిఈలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం సిబ్బంది ఉన్నారు.

సదర్ లాండ్‌లో ఎఎస్ఎన్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి తెనాలి : ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ సదర్ లాండ్ గ్లోబల్ సర్వీసెస్ సంస్థలో పట్టణానికి చెందిన ఏఎస్ఎన్ విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. కళాశాల చైర్మన్ అన్నాబత్తుని శివకుమార్ శుక్రవారం వెల్లడించిన వివరాల ప్రకారం ఇటీవల సదర్ లాండ్ సంస్థ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూ లలో బికాం, బిఎస్సీ, బిఏ ఆఖరి సంవత్సరం చదువుతున్న 61 మంది విద్యార్థులు పాల్గొని, సుమారు మూడు లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సంస్థ పంపిన ఎంపిక పత్రాలను విద్యార్థులకు అందించి, వారిని శివకుమార్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రాంచంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తెనాలి : స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. సదస్సు కు ఆ సంస్థ ఉపసంచాలకులు రవిశంకర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న కమిషనర్ బి.శేషన్న మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత, అక్షరాస్యత ఆవశ్యకత, పొదుపు లక్ష్యాలను, పేద వర్గాలకు కేంద్ర ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ మదన్‌మోహన్‌శెట్టి, మెప్మా సిఎంఎంవోలు వి.మాధవరావు, సిహెచ్ అరుణకుమారి, ఫెలిసిటేటర్ ఎస్‌డి మతీన్, సివోలు, ఆర్పీలు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ వయస్సు పెంపుపై హర్షం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి శుక్రవారం విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘం వికాస ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు యూనివర్సిటీల ఉద్యోగులను కూడా ఒకే కేటగిరీ కిందకి తీసుకువచ్చి 60 ఏళ్ల ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పొడిగించినందుకు విశ్వవిద్యాలయ ఉద్యోగుల సంఘం వికాస ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వికాస అధ్యక్షుడు టి. అనిల్ కుమార్ వర్సిటీలో ఉన్నమాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా భాగంగా భావించి ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని ఈ క్రమంలో రాష్ట్ర అభివృద్ధికి ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉందనేది సీఎం భావనగా పేర్కొన్నారు. అందులో ముఖ్యమంత్రి విద్యాభివృద్ధికి ఇచ్చిన ప్రాముఖ్యత లో భాగంగా విశ్వవిద్యాలయాలన్ని బలోపేతం చేసే ఆలోచనలో భాగంగా టీచింగ్ రిక్రూట్మెంట్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు 60 నుండి 62 ఏళ్లు పెంచడం జరిగిందని ఇందుకు సహకరించిన విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పభుత్వ ప్రధాన సలహా దారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు చంద్రశేఖర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులకి వికాస కార్యవర్గం నుండి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వికాస వైస్ ప్రెసిడెంట్ ఎం. ప్రసాద్, జనరల్ సెక్రటరీ కె. శ్రీనివాసరావు, కోశాధికారి పి. ఆనంద్ కుమార్, జాయింట్ సెక్రెటరీలు బి.నర్సారెడ్డి, రెడ్డి ప్రకాష్ రావు, డి ఇ ఇ కే.సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఏఎన్యూ ఉద్యోగుల సంఘం

ఆరోగ్య సురక్ష క్యాంపునకు విశేష స్పందన

ప్రజాశక్తి దుగ్గిరాల

మండలంలోని రేవేంద్రపాడులో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ టు క్యాంపునకు విశేష స్పందన లభించినది 423 మంది గ్రామ ప్రజలు హాజరై వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి మాట్లాడుతూ ఇక్కడ పరీక్షల అనంతరం మెరుగైన వైద్యం అవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా చికిత్స పొందటానికి ఆరోగ్య శ్రీ పథకం 25 లక్షలకు పెంచారన్నారు. జడ్పిటిసి మేకతోటి అరుణ మాట్లాడుతూ పేద ప్రజల విలువలు తెలిసినా ముఖ్యమంత్రి కాబట్టి వైద్యానికి ప్రాముఖ్యత ఇస్తున్నారని స్పెషలిస్టుల చేత పేద ప్రజలకు వైద్యం అందిస్తున్నారనారు. గురువారం పదవి బాధ్యతలు స్వీకరించిన మండల ఎంపీడీవో బి భార్గవి క్యాంపును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పలుకూ రి మేరమ్మ ఉప సర్పంచ్ షేక్ బాజీ వైఎస్ఆర్సిపి నాయకులు పలుకూరి శామ్యూల్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు

దేవాంగులకు సీట్లు కేటాయించాలి

ప్రజాశక్తి మంగళగిరి

రాబోయే ఎన్నికల్లో దేవాంగలకు మూడు అసెంబ్లీ , ఒక పార్లమెంట్ సీటును అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవాంగ కర్ణ నాగరాజు, పుచ్చల రామకృష్ణ తెలిపారు. శుక్రవారం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వారి ఓట్లు10,000 వేల నుంచి 15,000 వరకు ఉన్నాయని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు తప్ప తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మాకు ఏ పార్టీ అయితే మాకు సీట్లు కేటాయిస్తారో వారి వెంట నడిచి అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు బల్ల వెంకటరమణ, బీరకప్రసాద్, వేమన దుర్గారావు , కాలేపు సత్యనారాయణ, కుర్మా రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు కాట్రగడ్డ మధు వితరణ

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన వడ్డేశ్వరం సుబ్బారావు, పఠాన్ సుభాని, ముద్దినేని పుష్పలత, మాదినేని వెంకటేశ్వరమ్మ తదితరులు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు అనారోగ్య బాధితులను పరామర్శించి, ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున, 40 వేల రూపాయలను తెలుగుదేశం నాయకులతో కలిసి, శుక్రవారం అనారోగ్య బాధ్యతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో గ్రామంలోని అనారోగ్య బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగినదని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రహ్మణ్యం, షేక్ నాగూర్ వలి, కొడవటి సురేష్, వడ్డేశ్వరం అబ్రహం, కామినేని సాంబశివరావు పాల్గొన్నారు.

పక్షుల కేంద్రాన్ని సందర్శించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

ప్రజాశక్తి తెనాలి

శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్ స్వాతి శుక్రవారం పెదకాకాని మండల పరిధిలోని ఉప్పలపాడు పక్షుల కేంద్రాన్ని సందర్శించారు. మండల తహశీల్దార్ రత్నంతో కలిసి ఆమె పలు ప్రాంతాలలో పర్యటించారు. దానిలో భాగంగానే ఉప్పలపాడు పక్షుల కేంద్రాన్ని కూడా ఆమె పరిశీలించారు. ప్రత్యేకించి పక్షులు అక్కడకు ఏ ఏ సీజన్లో వస్తాయి, అవి రావడానికి గల కారణాలు, కేంద్రం నిర్వహణ విధానాలను చైర్మన్ అనిల్ ద్వారా తెలుసుకున్నారు.

ఎఎన్‌యు నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్‌తో ఎంఒయు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విభాగం, పొన్నూరు మండలంలోని గొల్లమూడి పాడు లో ఉన్న నాట్కో లెర్నింగ్ స్కూల్ తో శుక్రవారం ఎంఒయు జరిగింది. వర్సిటీ సినిమా, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, టీవీ బోధన సిబ్బంది, విద్యార్థి కళాకారుల చేత నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్ విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే వర్సిటీ విద్యార్థి కళాకారులకు కూడా అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహించుకునేందుకు నాట్కో స్కూల్ పరస్పరం సహకారం అందించనుంది. విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. కరుణ, నాట్కో స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ మదన్ కుమార్, ఏ. ఓ రమణా రెడ్డి లు రెండేళ్ల కాలానికి ఎంవోయు పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి. వరప్రసాద్ మూర్తి, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డీన్ డాక్టర్ జి. అనిత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ జే .మధుబాబు, విభాగం గౌరవ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్వి భూషణ్, అధ్యాపకులు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్లలో నిర్లక్ష్యం

పలువురు ఆర్ఒలు, ఆర్ఐలకు కిమిషనర్ షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి-గుంటూరు

నగరపాలక సంస్థకు రావాల్సిన రెవెన్యూ ఆశీల వసూళ్ళలో నిర్లక్ష్యం కనబరిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని, జిఎంసి ఆదాయానికి గండి కొడితే ఉపేక్షించబోమని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. నగరపాలక సంస్థకు చెందిన 2023-24కి సంబందించి నిర్వహించిన టెండర్లలో గత ఏడాదికన్నా తక్కువ మొత్తంలో టెండర్ నమోదు అయినందున, జిఎంసి ఆదాయానికి నష్టం వాటిల్లకుండా డిపార్ట్మెంట్ వసూళ్లకు నిర్ణయించామని, ఆసీలు వసూళ్ళలో నిర్లక్ష్యం కనబరిచిన రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు, డిప్యూటీ కమిషనర్లకు శుక్రవారం నగర కమిషనర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిఎంసి పరిధిలోని కొల్లిశారద మార్కెట్, పివికె నాయుడు మార్కెట్, కన్యాకాపరమేశ్వరి గుడి దగ్గర మార్కెట్, అరండల్‌పేట గడ్డి మార్కెట్లు, పివికె నాయుడు మార్కెట్ సైకిల్‌స్టాండ్, వెన్‌లాక్ మార్కెట్ స్టాండ్లు, మరుగుదొడ్లకు సంబందించి విజ్ఞాన మందిరం ఎదురు, నాజ్ సెంటర్, గాంధీపార్కు, బండ్లబజార్, తాలుకా ఆఫీస్ వద్ద, కష్ణాపిక్చర్ ప్యాలెస్, బస్‌స్టాండ్, కొల్లి శారదా మార్కెట్ వద్ద ఉన్న మరుగుదొడ్ల నుండి ఆశీలు వసూళ్లు నిర్దేశిత లక్ష్యం మేరకు జరగలేదన్నారు. వసూళ్ల నిర్లక్ష్యంపై ఆర్ఐ, ఆర్ఓలకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. సంబంధిత డిప్యూటీ కమిషనర్లను రెవెన్యూ వసూళ్ళపై ప్రత్యేక దష్టి సారించి, వసూళ్ల లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. రెవెన్యూ వసూళ్ళలో నిర్లక్ష్య వైఖరి కనబరిచి, జిఎంసి ఆదాయానికి నష్టం కలిగించేలా వ్యవహరించటంపై శాఖాపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో అని ఆర్ఐలు కె.రాజేంద్రప్రసాద్, ఏ.శ్రీనివాసరావు, షేక్. సలాం, హయత్వా వలి, కరిముల్లాఖాన్, ఆర్ఓలు కె.సాంబశివరావు, బాలాజీబాష, ఎం.రెహ్మాన్, డిప్యూటీ కమిషనర్లు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, టి.వెంకట కష్ణయ్య, డి.రవీంద్రలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని తెలిపారు.

రైల్వే స్థలాల బాధితులకు రాజకీయ పార్టీల మద్దతు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఐక్యంగా ఉండి అందరం ఒకతాటి పైకి వద్దామని, రైల్వే అధికారులు కూల్చి వేయడానికి వస్తే మూకుమ్మడిగా ఎదుర్కొందామని సిపిఎం, సిపిఐ, వైసిపి, టిడిపి, కాంగ్రెస్, జనసేన పార్టీల నేతలతో పాటు రైల్వే స్థలాల బాధితులు ముందుకొచ్చారు. శుక్రవారం రాత్రి రన్నింగ్ రూమ్ సెంటర్ వద్ద గల రామాలయం ముందు జరిగిన అఖిలపక్ష పార్టీల సమావేశంలో ఆయా పార్టీల నాయకులు బాధితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులతో పాటు బాధితులు మాట్లాడారు. ఇళ్ల స్థలాలు ఇక్కడే ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ రైల్వేకు అవసరమయ్యి ఈ స్థలాలు తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాలు రైల్వేకు చూపించాలని కోరారు. లేదంటే తమకు స్థలాలు చూపించి అక్కడే నివాసాలు నిర్మించాలని కోరారు. పేదలను ఈ కష్టాల నుంచి గట్టెక్కించే విధంగా కార్యాచరణ ఉండాలని ఏకాభిప్రా యానికి వచ్చారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సమస్య పరిష్కార దిశగా కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని తీర్మానించారు. పేదల ఇళ్లను కూలిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేదిలేదని, ప్రస్తుతం నివాసం ఉంటున్న ప్రజలకు ఎక్కడ ఉంటున్న వారికి అక్కడే ఇచ్చి రెగ్యులరైజేషన్ చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇళ్లు కూల్చివేతకు రైల్వే సిబ్బంది వస్తే అందరూ కలిసి ప్రతిఘటనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎంపిలు విజయసాయిరెడ్డి, గల్లా జయదేవ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు. సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, డివి భాస్కరరెడ్డి, కె.బాబూరావు, పి.లక్ష్మణరావు, ఆచారి, వైసిపి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాలసోమిరెడ్డి, ఇ.డేవిడ్‌రాజు, ఎం.వెంకటరామిరెడ్డి, ఎం.ప్రకాష్, టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, కేళి వెంకటేశ్వరరావు, ఎం.పుల్లారెడ్డి, ఐ.మురళీ, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, టి.వెంకటయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దర్మనపు సామ్మేలు, ఆయా ప్రజాసంఘాలు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు డి వెంకటరెడ్డి

ఓటరు క్లైయిమ్‌లు సక్రమంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఓటరు క్లైయిమ్‌లను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు పాటిస్తూ సక్రమంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల నిర్వహణ సన్నద్ధత , ఓటర్ల జాబితా నవీకరణ అంశాలపై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జేసీ జి.రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావు, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఓటరు క్లైయిమ్‌లను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. చేర్పులు, తొలగింపుల క్లైయిమ్స్‌ను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ధవపత్రాలను జత చేసి రిమార్కులను బూత్‌లెవల్ అధికారులు అందించేలా ఈఆర్వోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.చేర్పులకు సంబంధించిన ప్రతి క్లైయిమ్‌ను ఈఆర్వోలు స్వయంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఓటరు జాబితాలో తొలగింపులకు సంబంధించిన క్లైయిమ్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి మాత్రమే పరిష్కరిచటం జరుగుతుందని, అందువలన బీఎల్వో, ఏఈఆర్వో, ఈఆర్వో రిమార్కులతో సంబంధిత ధవపత్రాలు జత చేసి కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగంలో అందించాలన్నారు. పోలింగ్ బూత్‌లలో మౌలిక సౌకర్యాల పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎస్ఎస్ఆర్ 2024 ఓటర్ల తుది జాబితాలో ఉన్న ఓటరుల ఫోటో, చిరునామా ఇతర వివరాల సవరణలు, డూప్లికేట్, మరణించిన వారి ఓట్లు తొలగింపు ప్రక్రియ పదిహేను రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సునిశితమైన, సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లలను ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈఆర్వోలు, సెక్టోరల్ అధికారులు సమన్వయంతో వెంటనే గుర్తించాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు త్వరలోనే జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.రవీంద్రరావు, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

సందడిగా విజ్ఞాన్ మహోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న విజ్ఞాన్ మహోత్సవ్-2కె24 ఉత్సాహంగా కొనసాగుతుంది. 75 ఈవెంట్లలో క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రాంగణం కోలాహలంగా మారింది. బాస్కెట్ బాల్, ఖోఖో, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ ఇంకా అనేక క్రీడా పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ జీవితంలో కష్టపడి పనిచేయటంతోపాటు, బాగా కృషి చేసిన వారే ఉన్నత స్థానాలు అధిరోహిస్తారని అన్నారు. మీ కలల సాకారానికి అంకిత భావంతో కృషి చేయాలని చెప్పారు. ఇది సాధించలేమనే భయం, సందేహాలు జీవితంలో ఎప్పుడూ తావివ్వొద్దని అన్నారు. డబ్బుతో సాధించలేనివి ఎన్నో ప్రేమ, మన్నింపు దైర్యంతో సాధించవచ్చని చెప్పారు. క్రీడలు శారీరక ఉల్లాసానికే కాకుండా మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు సోలో సాంగ్స్, లఘునాటికలు, రెట్రో డ్యాన్స్, జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వీటితోపాటు కల్చరల్, లిటరరీ, ఫైన్ ఆర్ట్స్, ఫ్యాషన్ స్కెచ్చింగ్ పోటీల్లో విద్యార్థులు సత్తా చాటారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాధన్, ఆయా విభాగాల డీన్లు పాల్గొన్నారు. నేటి ముగింపు కార్యక్రమానికి ఇండియన్ క్రికెట్ టీమ్ మాజీ సెలక్టర్ ఎంఎస్‌కె ప్రసాద్, ఫిల్మ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం, స్క్రీన్ రైటర్ బుర్రా మాధవ్ పాల్గొంటారని వీసీ తెలిపారు.

బాస్కెట్‌బాల్ ఆడుతున్న విద్యార్థులు

'సుందరం మాస్టర్'యూనిట్ సందడి

విజ్ఞాన్స్ విద్యాసంస్థలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన నేను... సినీ హీరోగా మీ ముందుకు మీలో ఒకడిగా వస్తున్నాని, మీరే నా భరోసానని సినీ యాక్టర్ హర్ష చెముడు (వైవా హర్ష) అన్నారు. విజ్ఞాన్స్ మహోత్సవ్‌లో " సుందరం మాస్టర్ " సినిమా యూనిట్ సందడి చేసింది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో హర్ష చెముడు, డైరక్టర్ కల్యాణ్ సంతోష్, మ్యూజిక్ డైరక్టర్ చరణ్ పాకాల, ప్రొడ్యూసర్ సుధీర్ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన సినిమా హీరో హర్ష చెముడు మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా కొత్తగా ప్రయత్నించాలంటే గ్రాడ్యుయేషన్ సమయయే సరైనదన్నారు. ఒకేసారి పెద్ద పెద్ద లక్ష్యాలను ఎంచుకోకుండా, మొదట చిన్న చిన్న లక్ష్యాలను నిర్ణయించుకుని తర్వాత తర్వాత పెద్ద లక్ష్యాను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం సుందరం మాస్టర్ సినిమా యూనిట్ విద్యార్థులతో సెల్ఫీలు దిగారు.

ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు